తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
శుక్రవారం 09 మే 2025
పేజీలు : 8
Follow :



## లైసెన్స్ డ్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి**

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టం 2025ను రూపొందించటం జరిగిందని, చట్టం అమలులో భాగంగా రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్‌మెంట్ సహాయం కోసం లైసెన్స్ డ్ సర్వేయర్ శిక్షణకు మీ సేవ ద్వారా ఈ నెల 17వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ లైసెన్స్ పొందిన సర్వేయర్లకు శిక్షణ ఇచ్చిన తదుపరి జిల్లాల్లో లైసెన్స్ సర్వేయర్లుగా నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణను ఈ నెల 26 నుండి జూలై 26వ తేదీ వరకు 50 పని దినాలలో శిక్షణను అందిస్తారని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు సంబంధిత ధ్రువ పత్రాలతో మీ సేవ ద్వారా ఈ నెల 17 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

**○టీబీ రోగులు పోషకాహారం ○ ఔషధాలు తప్పనిసరిగా తీసుకోవాలి**

**○ కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):సూర్యాపేట జిల్లాను టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ఏర్పాటు చేసిన బ్రోస్ ఫౌండేషన్, ఆప్టిమస్ ఫార్మాషూటికల్ సెగ్మెంట్, ఫార్మసిటికల్ లోక్ భారతి ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్ ద్వారా టిబీ కిట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పోషకాహారం లోపం వలన టీబీ వస్తుందని,వైద్య సిబ్బంది టీబీ రోగులను గుర్తించి బలమైన ఆహారం, వైద్యం, న్యూట్రిషన్ కిట్లను ఉచితంగా అందించాలని అన్నారు. టీబీ రోగుల కొరకు ప్రధానమంత్రి టీబి ముక్తా భారత్ అభియాన్ పథకం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. టీబితో ఇబ్బంది పడేవారు తప్పనిసరిగా ఆరు నెలల పాటు టాబ్లెట్స్ వాడాలని, మధ్యలో టాబ్లెట్స్ వాడకపోతే జబ్బు తగ్గదని సూచించారు. నిక్షయ శివిర్ ద్వారా టిబి రోగులకి అవగాహన, టిబి రోగులకు సహాయం చేసేందుకు ఫార్మా కంపెనీలు ఇండస్ట్రీ వారు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వారికి సహాయం చేసేందుకు నిక్షేత్రగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా బ్రోస్ ఫౌండేషన్ ద్వారా 4684 కిట్స్, ఆప్టిమస్ ఫార్మాసిటికల్స్ సెగ్మెంట్ లోక్ భారతి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ ద్వారా 1429 కిట్స్ టీబీ పేషెంట్లకు అందించడం జరిగింది. ఈ కిట్ నందు ఒక కేజీ కందిపప్పు, అర కేజీ ఆయిల్, కేజీ పల్లీలు, మూడు కేజీల బియ్యం ఒక్కో టిబి పేషెంట్ కి అందించారు. పోషకాలతో కూడిన ఆహారం మందులు తప్పనిసరిగా ఉపయోగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటాచలం, డిప్యూటీ డిఎంహెచ్ఓ జయ మనోహరి, టిబి ప్రోగ్రాం అధికారిని డాక్టర్ నాజియా, డాక్టర్ వెంకట పాపిరెడ్డి, డాక్టర్ శ్రీశైలం, డిపిఓ ఉమా, సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






### భద్రాద్రిలో గాలి, వాన

# బీభత్సం

**కొన్నిచోట్ల పిడుగులు, నేలకూలిన వృక్షాలు**

**భద్రాచలం మే 08 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భద్రాచలం పట్టణంలో గురువారం సాయంత్రం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం కారణంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ గాలులకు వివిధ కాలనీలలో ఉన్న చెట్లు విద్యుత్ తీగలపై విరిగిపడటం, అదే స్థాయిలో వర్షం కురవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. అంతేకాకుండా భద్రాచలం పట్టణంలోని ఉరుములు మెరుపులతో వర్షం కురవడంతో బయటకు రావడానికి ప్రజలు తీవ్ర భయాందోళన చెందారు. భగవాన్ దాస్ కాలనీలో రాజరాజేశ్వరి దేవాలయం సమీపంలో కొబ్బరి చెట్టుపై పిడుగు పడి చెట్టు మొత్తం దగ్ధమైంది. ఇటీవల కాలంలో ఇంత బారీస్థాయిలో గాలులతో కూడిన వర్షం పడటం ఇదే మొదటిసారి. రోడ్లపై పడిన చెట్లను గ్రామపంచాయతీ, ఆర్ అండ్ బి అధికారులు తొలగించడానికి కృషి చేస్తుండగా, విద్యుత్ లైన్ పై పడిన వృక్షాలను విద్యుత్ శాఖ తొలగిస్తూ కరెంటు పునరుద్ధరణకు కృషి చేస్తున్నారు.

## సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**



కొండమల్లేపల్లి, మే 8 ( జనంసాక్షి ): కొండమల్లేపల్లి పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడకుండా కొండమల్లేపల్లి పట్టణంలో అధునాతన టెక్నాలజీతో ఏర్పాటు చేసిన ఎంఆర్ఆర్ డయాగ్నస్టిక్ క్లినిక్ లోగల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాగర్ రోడ్ గల విష్ణు కాంప్లెక్స్ లో ఎంఆర్ఆర్ డయాగ్నస్టిక్ క్లినిక్ ను ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి నూతన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ కొండమల్లేపల్లి పట్టణం హైదరాబాద్ లాంటి మహానగరాలకు ధీటుగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందడం ఎంతో సంతోషకరమన్నారు. అధునాతన టెక్నాలజీలతో అనుభవం గల వైద్యులచే ఎంఆర్ఆర్ డయాగ్నస్టిక్ క్లినిక్ ను ప్రజలందరూ ఆరోగ్యరీత్యా సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం న్యూరో సర్జరీ స్పెషలిస్ట్ డాక్టర్ జయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎంఆర్ఆర్ డయాగ్నస్టిక్ క్లినిక్ సూపర్ స్పెషాలిటీ సర్వీసెస్ మారుమూల ప్రాంతాలకు వెళ్లాలని ఒక మంచి ఉద్దేశంతో తక్కువ వైద్య ఖర్చులతో మారుమూల ప్రాంతాల ప్రజలకు సేవలు అందించాలని ఓపిలు, టెస్టులు, మెడిసిన్స్ అతి తక్కువ మోతాదులో తీసుకోబడుతుంద న్నారు. సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలలో మెదడు వెన్నెముకకి సంబంధించిన న్యూరో స్పెషలిస్ట్, మానసిక, సెక్స్ స్పెషలిస్ట్, ప్రసూతి గైనకాలజిస్ట్, ఎముకలు కీళ్లు స్పెషలిస్ట్ లు అందుబాటులో ఉంటారని వైద్య సేవలతో పాటు అత్యాధునిక టెక్నాలజీతో ల్యాబ్, బ్లడ్ కూడా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె. శ్రీజా రెడ్డి, డాక్టర్ కె. సృజన, డాక్టర్ ఎం. విష్ణువర్ధన్, మలిగిరెడ్డి రామానుజ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపిపిలు దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్, మాజీ జడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, గంధం సురేష్, కోట్ల జగదీశ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచల రామయ్య ను దర్శించుకున్న మంత్రి పొంగులేటి దంపతులు..

**- స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు - దంపతులు.**



**భద్రాచలం మే 08 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి- సతీమణి మాధురి దంపతులు భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు- సతీమణి ప్రవీణ దంపతులు కూడా ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి వివాహ వార్షికోత్సవం సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి చిత్రపటాన్ని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు- దంపతులు బహూకరించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి స్కిల్ మాట్రిక్స్ అమలు చెయ్యండి

## ఏఐటీయూసీ సింగమనేని ప్రసాద్..

**బూర్గంపహాడ్ మే 08 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయపరమైన స్కిల్ మాట్రిక్స్ అమలుపరచాలని ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు సింగమనేని ప్రసాద్ అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలో ఐటసి పరిశ్రమలో ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు సింగమనేని ప్రసాద్, గౌరవ సలహాదారులు తన్నీరు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి షేక్ జహూర్ ల ఆధ్వర్యంలో రెండో విడత గేట్ సమావేశం గుర్నువారం నిర్వహించారు. స్కిల్ మాట్రిక్ అమల్లో అనేక అవకతవకలు జరిగాయని, అర్హులైన వారికి స్కిల్ మాట్రిక్స్ అందని ద్రాక్షలా మారిందని, యాజమాన్యం అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలన్నారు. కార్మికుల శ్రమకు తగ్గ ఫలితం ఇస్తే ప్రొడక్షన్ తీసే దానిలో మరింత భాగస్వాములు అవుతారన్నారు. కమ్యూనిస్టు పార్టీ కార్మికుల శ్రమలో నుండి పుట్టిందని, వారు పడుతున్న



శ్రమకు యాజమాన్యం గుర్తించక తప్పదని, లేనిపక్షంలో కార్మికుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. శ్రమకు తగ్గ ఫలితం దక్కేవరకు ఎర్రజెండా నీడన పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కాంటాక్ట్ వర్కర్స్ అధ్యక్షుడు బల్లం నాగయ్య, ఉపాధ్యక్షులు కోటమర్తి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీలు ఉపేందర్, గౌతమ్, షేక్ సద్దాం, తోకల నాగరాజు, ఏఐటియుసి మహిళా నాయకురాలు లక్ష్మి, అనసూయ, రాజేశ్వరి, పిచ్చమ్మ, నాగరాజు, మోహన్ రావు కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.



# 16 లక్షల వ్యయం తో శివాలయంలో జలప్రసాదం(వాటర్ ప్లాంట్ ) ఏర్పాటు

**మేళ్లచెరువు (జనంసాక్షి)**
మేళ్లచెరువు మండల కేంద్రం లోని ఇష్ట కామేశ్వరీ సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వర స్వామి వారి ఆలయం లో భక్తుల తాగునీటి అవసరాల కోసం దివీస్ లేబరోటరీస్ వారు 2000 లీ.ల సామర్థ్యం గల వాటర్ ప్లాంట్ ను నిర్మించి,ది.08-05-2025(గురువారం) రోజున ప్రారంభించడం జరిగింది.దివీస్ లేబరోటరీస్ సిఎస్ఆర్ తెలంగాణ ఇంచార్జి, చౌటప్పల్ బ్రాంచ్ కు చెందిన బొప్పాడి కిషోర్ కుమార్,ఆలయ చైర్మన్ శాగంరెడ్డి శంభిరెడ్డిలు రిబ్బన్ కత్తిరించి ప్లాంట్ ను ప్రారంభించారు.2 వేల లీటర్ల కెపాసిటీతో రెండేళ్లపాటు సర్వీస్ ఇచ్చేవిధంగా 16.04 లక్షల వ్యయంతో నిర్మించి స్వామి వారికి బహుకరచామని కిషోర్ కుమార్ తెలిపారు.సూర్యాపేట జిల్లాలోని ఆలయాల్లో ఇది తొలివాటర్ ప్లాంట్ అని వివరించారు.భక్తుల తాగునీటి కోసం ఏర్పాటు చేయాలని కోరగానే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచనల మేరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు చైర్మన్ శంభిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.శాశ్వతంగా భక్తుల తాగునీటి అవసరాలు తీర్చడానికి ఇది ఉపయోగపడుతుందని ఈఓ గుజ్జుల కొండారెడ్డి అన్నారు. కార్యక్రమం లో.రేనివేషన్ కమిటీ సభ్యులు ఓరుగంటి నరసింహారావు, చాగం రెడ్డి గోవింద రెడ్డి, కమతం శ్రీనివాసరావు, సుంకర బోయిన చందర్రావు, ఉప్పతల శంకర్ గ్రామ పెద్దలు శాగంరెడ్డి గోవిందరెడ్డి. కాకునూరి వెంకటరెడ్డి, గజ్జల శంకర్ రెడ్డి, శెట్టి రామచందర్ రావు, గజ్జల కొండారెడ్డి, త్రిపుర నర్సింహారెడ్డి, ముడెం శ్రీనివాస్ రెడ్డి, సాముల శ్రీనివాస్ రెడ్డి, బండ్ల బిక్షం ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యువతి అదృశ్యం

**చౌటుప్పల్, మే 8 (జనంసాక్షి ):**
చౌటుప్పల్ మండలం ఖైతపురం గ్రామానికి చెందిన యువతి అదృష్యమైంది. సీఐ మన్మథ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన ముద్దం నికిత(24) బి.టెక్ చదివి ఇంట్లోనే ఉంటుంది. బుధవారం సాయంత్రం ఆమె ఎవరికీ చెప్పకుండా ఒంటరిగా ఇంటి నుండి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు పరిసరాల్లో వెతికారు, కానీ ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ఎమ్మెల్యే సహకారంతో బోరు మోటార్స్ మంజూరు



మర్రిగూడ, మే 8 (జనంసాక్షి)
ఎమ్మెల్యే సహకారంతో బోరు మోటార్స్ మంజూర), మర్రిగూడ మండలం కేంద్రంలో రెండు బోరు మోటార్లను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి సాకారం తో వాడుకోవడానికి బోర్ మోటర్లు మంజుర్ చేయడం జరిగింది. బోర్ మోటర్లులు ప్రజలకు ఎండాకాలంలో నీటి ఇబ్బంది లేకుండా ఉండడానికి రెండు బోరు మోటర్లు మంజూరు చేసినందుకు మర్రిగూడ గ్రామ ప్రజలు మునుగోడు ప్రదాత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు, కార్యక్రమంలో మర్రిగూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామదాసు శ్రీనివాస్. మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు పొనుగోటి శేఖర్, చిలువేరు మహేష్, ఎండి బాబా ,ఎడ్ల ముత్తయ్య, ఆర్డబ్ల్యూఎస్ వెంకటేశ్వర్లు గ్రామపంచాయతీ సెక్రటరీ యూసుఫ్ మర్రిగూడ గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు,పాల్గొనడం జరిగింది.

# వివాహ వేడుకకు హాజరైన రామకొండా రెడ్డి



**భద్రాచలం మే 08 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లో గురువారం జరిగిన వివాహ వేడుకకు బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు కామిరెడ్డి రామకొండా రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. భద్రాచలం అక్షయ ఫంక్షన్ హాల్ లో జరిగిన మారం కొండారెడ్డి - నాగమణి - దంపతుల కుమారుడు నిఖిల్ రెడ్డి - ప్రీతి ల వివాహ మహొత్సవ వేడుకకు హాజరై, నవ వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి, ఆత్మీయ శుభాకాంక్షలు అందజేసిన కామిరెడ్డి రామకొండా రెడ్డి తో పాటు మాజీ ఎంపీపీ కైపు రోసిరెడ్డి, బిజ్జం వెంకట రామిరెడ్డి (సాక్షి ), బాల నాగిరెడ్డి, లోకి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి- గాయత్రి దంపతులు, బంధుమిత్రులు, బూర్గంపహాడ్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**



ఊర ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆలయ నిర్వాహకులు వల్దాస్ రెబల్ శ్రీను అన్నారు.జిల్లా కేంద్రంలోని కృష్ణా టాకీస్ సమీపంలో మాదిగ కులస్తుల శ్రీఊర ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఘనంగా కొనసాగుతున్నాయి.వేద పండితులు దేవాలయానికి మామిడి తోరణాలు కట్టి వేడుకలను ప్రారంభించారు. గణపతి పూజ,పుణ్యాహవాచనం, పంచగవ్య ప్రాశనం, రక్షబంధనం, దీక్ష స్వీకరణ,గోపూజ, యాగశాల ప్రవేశం, సర్వోతభద్ర మండలం, యాగ దేవతమంట ఆరాధన, అఖండ దీపస్థాపన నిర్వహించారు.అదే విధంగా సాయంత్రం జలదివాసం, మంగళ హారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. మూడు రోజులపాటు జరిగే ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహొత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఆదివారం బోనాలు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

# వరకట్న వేధింపుల కేసులో వ్యక్తికి జైలు 500 జరిమాన

**బూర్గంపహాడ్ మే 08 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన యారం కోటిరెడ్డి కి వరకట్నం వేధింపుల కేసులో ఆరు నెలలు జైలు శిక్షను, 500 రూపాయలు జరిమానా విధించారు. యారం శ్రీలక్ష్మి తన భర్త యారం కోటిరెడ్డి అదనపు వరకట్నం కొరకు వేధిస్తున్నాడని బూర్గంపహాడ్ పోలీస్ స్టేషన్లో 2016లో ఫిర్యాదు చేశారు. క్రైమ్ నెంబర్ 149 బై 2016 గా ఎఫ్ఐఆర్ నమోదు చేసి బూర్గంపహాడ్ పోలీస్ వారు కోర్టు లో చార్జి షీట్ దాఖలు చేశారు. అది కాస్త కోర్టు కేసు నెంబర్ సిసి 721 పై 2016గా కేసు నడుస్తూ వచ్చింది. ఈ కేసులో గురువారం తీర్పుని భద్రాచలం మొదటి శ్రేణి న్యాయమూర్తి వి శివ నాయక్ తీర్పు వెలువరించారు. అందులో ముద్దాయి యారం కోటిరెడ్డి కి ఆరు నెలలు జైలు శిక్ష, 500 రూపాయలు జరిమానా విధించినట్లు న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

# సిపిఐ మండల ప్రధాన కార్యదర్శిగా ఎర్రసాని రవి

**కోదాడ,జనంసాక్షి:**




సిపిఐ పార్టీ అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి గా అనంతగిరి గ్రామానికి చెందిన ఎర్రసాని రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత మూడు సంవత్సరాలుగా ఏఐటీసీ మండల ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న రవి బుధవారం అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామంలో జరిగిన మండల మహాసభలలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.... ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల పార్టీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానన్నారు. మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు. ఎన్ని పార్టీలు వచ్చిన ప్రజల పక్షాన పోరాడేది ప్రశ్నించేది ఒక కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అన్నారు. ఈ సందర్భంగా రవి ని పార్టీ ప్రతినిధులు అభినందించారు.



**మంత్రి పొంగులేటికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే పాయం**

**బూర్గంపహాడ్ మే 08 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటిసి అతిథి గృహంలో తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పెళ్లి రోజు సందర్భంగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉప సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి బట్టా విజయ్ గాంధీ, కైపు శ్రీనివాస రెడ్డి, ఇంగువ రమేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## మంత్రి పొంగులేటి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన పోతిరెడ్డి..

**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి- మాధురి దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మాజీ పిఏసిఎస్ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత మంత్రి పొంగులేటి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.**

# సాక్షి ఎడిటర్ ఆర్. ధనంజయ రెడ్డి నివాసం పై ఏ పి పోలీసుల దాడి పై నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా జర్నలిస్ట్ ల నిరసన

**భువనగిరి టౌన్, మే 8(జనంసాక్షి)**
జిల్లా కేంద్రంలోని జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద రహదారి పై జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జిల్లా అధ్యక్షుడు యంబ నర్సింహులు, వివిధ పార్టీల నాయకులు కొలుపుల అమరేందర్ కొండమడుగు నరసింహ వేషాల అశోక్, బర్రె జహంగీర్ కందుల శ్రీనివాస్ ఎనబోయిన ఆంజనేయులు,అన్ని జర్నలిస్టు సంఘాల నాయకులు, కాంగ్రెస్,బీజేపీ, బిఆర్ ఎస్, సీపీఎం, సిపిఐ , కుల సంఘాల ప్రతినిధులు, ప్రజా సంఘాలు, పాల్గొన్నారుఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కొండమడుగునర్సింహా టియూడబ్ల్యూజే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ టిఆర్ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షులు ఏ వి కిరణ్ కుమార్, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్, టియుడబ్ల్యూజేఐజేయు పట్టణ కార్యదర్శి కందుల



శ్రీనివాస్ మాటూరు బాలరాజు గౌడ్, సురుపంగ శివలింగం, బూరుగు మణికంఠజర్నలిస్ట్ సంఘాల నాయకులు కూరెల్ల మల్లేష్,కాజా బాయ్ లక్ష్మీనారాయణ పాక జహంగీర్ కనక బాలకృష్ణ భువనగిరి శ్రీనివాస్ బండారు జగదీష్, ఎస్ డి అఫ్జల్, ఎండి జాకీర్, నిమ్మల సురేష్, గడ్డం వెంకటేష్, సతీష్,బుగ్గ శ్రీను, శ్యామల శోభన్ బాబు, నవీన్, హరిబాబు, ఇటుకల దేవేందర్, కైరంకొండ నవీన్, గుండేటి హరిబాబు, ఈరపాక నరసింహ, మాయ కృష్ణ,వీరపాక నరసింహ, మాయ కృష్ణ, భువనగిరి సాక్షి ఆర్సి ఇంచార్జ్ మాటూరి వెంకటేశ్వర్లు,ఎండి జనాలుద్దీన్ రమేష్, లోడే చంద్ర శేఖర్ గౌడ్, వడ్లకొండ భరత్, కోరుటూరి ఉపేందర్, ఎర్ర శ్రీకాంత్, కూర వెంకటేష్, శంకర్ తదితరులు ఉన్నారు కుల సంఘాలు ప్రజాసంఘాల నాయకులు ఈ నిరసనలో పాల్గొన్నారు.

# బుద్ధ వనంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు : డిఎంఎచ్.ఓ పుట్ట శ్రీనివాస్

**నాగార్జున సాగర్,మే 08(జనంసాక్షి):**
ఈనెల 12వ తేదీన మిస్ వరల్డ్ కాంపిటీటర్స్ నాగార్జునసాగర్ లోని బుద్ధ వనాన్ని సందర్శిస్తున్నందున బుద్ధ వనములో మెడికల్ క్యాంపును నిర్వహిస్తున్నట్లు నలగొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ట శ్రీనివాస్ తెలిపారు. గురువారం నాడు ఆయన మెడికల్ క్యాంపు ఏర్పాటుకై బుద్ధవనం, విజయ విహార్ అతిథి గృహాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 12వ తేదీన మిస్ వరల్డ్ కాంపిటీటర్స్ నాగార్జునసాగర్ ను సందర్శిస్తున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల



మేరకు వైద్య సిబ్బందితో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మెడికల్ క్యాంపు ఏర్పాటుకై మిస్ వరల్డ్ కాంపిటేటర్స్ సందర్శించే విజయ విహార్ అతిథిగృహం, బుద్ధవనాన్ని పరిశీలించమన్నారు. మిస్ వరల్డ్ పోటీదారులు ఎక్కువ సమయం కేటాయించే బుద్ధ వనం వద్ద మెడికల్ క్యాంపు ను ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. దీనితోపాటు స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో అన్ని వసతులతో, ఆధునిక మెడికల్ ఎక్యుప్మెంట్స్తో, వివిధ గ్రూపులకు చెందిన బ్లడ్ ప్యాకెట్లను అందుబాటులో ఉండే విధంగా ఒక ప్రత్యేక వార్డును ఏర్పాటు చేశారన్నారు. వీరితోపాటు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కేశ రవి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ కృష్ణకుమారి, పెద్దవూర మండల వైద్యాధికారి నగేష్,, విజయ విహార్ మేనేజర్ కిరణ్ కుమార్, బుద్ధవనం ఈవో రవిచంద్ర తదితరులు ఉన్నారు.

# తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించాలి

**చౌటుప్పల్ ,మే 08,(జనం సాక్షి):**
రైతులు తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ సుజాత, డాక్టర్ వాణిశ్రీ అన్నారు.చౌటుప్పల్ మండలం చిన్న కొండూరులోని రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయంలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల పద్ధతులు రైతులకు వివరించారు. తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట అవసరం మేరకురసాయనాలను వినియోగించడం ఎరువులు పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకుభద్రపరిచుకోవటం వంటి సూచనలు చేశారు.సాగునీటిని ఆదా చేసే మార్గాలను, పంట మార్పిడి చెట్లను పెంచుట వరి,పత్తి పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి, మేలైన విత్తన వంగడాల గురించి పూర్తి సమాచారం వివరించారు.చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ సీజనకు ముందే మహోత్తరమైన మంచి కార్యక్రమాన్ని చేపట్టడం చాలా మంచి పరిణామం, శాస్త్రవేత్తలే రైతుల దగ్గరికి వచ్చి చేసే ఇటువంటి ప్రోగ్రాం రైతులకు బాగా ఉపయోగపడుతుంది. గతంలో తంగేడు,జిల్లేడు



ఆకులను వేసి కలియదున్ని భూసారాన్ని కాపాడుకునేవారు. ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా జీలుగా జనుము వంటి పచ్చిరొట్ట ఎరువులని ముందే కలియదున్ని భూసారాన్ని కాపాడాలి అని సూచించారు. అలాగే ఆయిల్ ఫామ్ సబ్సిడీని ఉపయోగించుకోవాలని సూచించడం జరిగింది. కలుపు మందులకు బదులుగా కలుపుతీస్తేనే రైతులకు బాగా ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. క్లస్టర్ పరిధిలో ఏఈవోలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు కాబట్టి వారి యొక్క సలహాలను సూచనలను పొందాలన్నారు. హెచ్ ఓ కవితఆయిల్ పామ్ సబ్సిడీ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకులఇంద్రసేనారెడ్డి,వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్, సంజీవరెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారులు, బక్క శ్రీనాథ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## యువత స్వయం ఉపాధితో ఎదగాలి

**• రాజీవ్ యువ వికాసం పథకాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలి**
**• కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి**

పి.ఏ.పల్లి,మే 8 (జనంసాక్షి)
పి.ఏ.పల్లి మండలం వద్దిపట్ల గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుండెబోయిన నగేష్ సోదరుడు వెంకటయ్య తన పొలంలో నిర్మించినటువంటి చేపల చెరువును వారి విజ్ఞప్తి మేరకు కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి హాజరై రిబ్బన్ కట్ చేసి చెరువులో చేప పిల్లలను వదిలారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత స్వయం ఉపాధితో ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీ యువ వికాసం పథకాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడియా నాయక్ మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 16న నగర కార్పొరేషన్ ఆఫీస్ ముట్టడి..

**సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్**



**ఖమ్మం, (జనంసాక్షి) :**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని స్థానిక సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 16న ఖమ్మం నగర కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు సీపీఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై. విక్రం తెలియజేశారు. గురువారం నాడు సీపీఐ (ఎం) రఘునాథపలెం మండల కమిటీ సమావేశం స్థానిక సుందరయ్య భవనం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వై విక్రం పాల్గొని మాట్లాడుతూ నగర పరిధిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ఇంటి ఇంటి సర్వేలు నిర్వహిస్తున్నామని, ఈ సర్వేలలో ప్రజల వద్ద నుండి అనేక సమస్యలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారం కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వివిధ రకాల ఫించన్లు అప్లికేషన్స్ పెట్టుకొని సంవత్సరాలు గడుస్తున్నా కొత్త ఫించన్లు రావడం లేదని తెలియజేశారు. ఇందిరమ్మ ఇండ్లకు వందలాది మంది అప్లికేషన్ పెట్టుకోగా సర్వేలు నిర్వహించి, అర్హత కలిగిన వారందరిని గుర్తించి, కేవలం ఒక్కొక్క డివిజన్, గ్రామాలలో కొద్ది మందిని మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అర్హత లిస్టులో చేర్చారన్నారు. అనేకమంది నిరుపేదలు ఇండ్లు లేక అద్దె ఇంట్లో ఉంటూ అనేక ఆర్థిక ఇబ్బందు లకు గురి అవుతున్నారన్నారు. అర్హత కలిగిన వారందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. కొత్త రేషన్ కార్డులు లేక అనేక మంది ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం అర్హత కలిగినవారందరికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రఘునాథపాలెం మండల కార్యదర్శి ఎస్. నవీన్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు గూగుల్ కుమార్, కూచిపూడి నరేష్, వల్లూరు శ్రీనివాసరావు, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, కనగంటి తిరపయ్య, షేక్ ఇమామ్, షేక్ షరీఫ్, మంగమ్మ, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యనారాయణ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..**



**బూర్గంపహాడ్ మే 08 (జనంసాక్షి):**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక తాళ్ల గోమ్మూరు గ్రామంలో రాజ్యలక్ష్మి గోదా సమేత శ్రీ సత్యనారాయణ స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే పాయం పుష్పగుచుం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, కైపు శ్రీనివాస్ రెడ్డి, ఇంగువ రమేష్, బెల్లంకొండ రామారావు, నాగిరెడ్డి, ప్రసాద్, నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, గుడికమిటీ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ సేవలను విస్తృతపరచండి

**పోస్టల్ అవార్డుల ప్రధాన ఉత్సవంలో పోస్టల్ సూపరిండెంట్ వీరభద్ర స్వామి**



**మధిర, మే 08 జనంసాక్షి:**
పోస్టల్ సేవలను ప్రజలకు చేరువయ్యేలా విస్తృతపరచాలని పోస్టల్ సూపరిండెంట్ వీరభద్ర స్వామి అన్నారు. గురువారం మధిర సబ్ ఆఫీసులో పోస్టల్ మధిర సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ వై. కోటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గత వార్షిక సంవత్సరంలో పోస్టల్ సేవలను అత్యుత్తమంగా అందించిన వారికి పోస్టల్ సూపరిండెంట్ వీరభద్ర స్వామి చేతులు మీదగా వివిధ కేటగిరీల్లో బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పోస్టల్ సూపరిండెంట్ వీరభద్రస్వామి మాట్లాడుతూ ప్రజలకు చేరువయ్యేలా పోస్టల్ డిపార్ట్మెంట్ పథకాలను విస్తృత పరచాలని పోస్టల్ మరియు గ్రామీణ తపాలా సిబ్బందిని ఆయన కోరారు. నేడు పోస్ట్ ఆఫీస్ ద్వారా ఎన్నో పథకాలు ఉన్నాయని, చిన్న పిల్లల దగ్గర నుండి పెద్దవాళ్ల వరకు సేవింగ్స్ పథకాలు ఉన్నాయని వీటిని గురించి వారికి తెలియపరిచి ఈ పథకాల లాభాలను వారికి అందే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. ఎస్.బి, ఆర్డి, టిడి, ఎస్ఎస్ఎ లాంటి పథకాలతో పాటు ఆర్.పి.ఎల్.ఐ, పి.ఎల్. ఐ లాంటి పథకాలను ప్రజలకు చేరువు చేయాలని ఆయన కోరారు. అంతేకాక పోస్ట్ ఆఫీస్ ద్వారా యాక్సిడెంట్ పాలసీలను గ్రామీణ ప్రాంత ప్రజలకు అందించాలని ఆయన కోరారు. పోస్టల్ పేమెంట్ బ్యాంకు ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజల్లో విస్తృత సేవలు అందించాలని ఆయన కోరారు. భారతదేశంలో అతి నమ్మకమైన వ్యవస్థ పోస్ట్ ఆఫీస్ మాత్రమేనని ఈ వ్యవస్థ పై ప్రజల్లో పూర్తి నమ్మకం ఉందని పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా సేవలు విస్తృతపరచాలని పోస్టల్ సిబ్బందిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు మరియు గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

# తునికాకు కట్ట ధర నాలుగు రూపాయలు చెల్లించాలి



**చర్ల (జనంసాక్షి)**
తునికాకు కట్ట ధర రూ.4 లు చెల్లించాలని ఆదివాసీల డిమాండ్ చేశారు. చర్ల మండలంలోని బోధనెల్లి గ్రామంలో గురువారం 25 గ్రామాల ఆదివాసీలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తునికాకు సేకరణ.. పుణికకు కట్ట ధర నిర్ణయం పై చర్చించారు. తునికాకు దొర నిర్ణయంలో రాజకీయ జోక్యం సరికాదన్నారు. తునికాకు సేకరణ చేసే ప్రజలతో గుత్తేదారులు అగ్రిమెంట్ చేసుకొని న్యాయబద్ధమైన ధరను నిర్ణయించాలని వారు డిమాండ్ చేశారు. చర్ల, దేవరపల్లి యూనిట్ల పరిధిలోని ఎర్రంపాడు చెన్నాపురం బత్తైనపల్లి బక్క చింతలపాడు, కుర్నపల్లి , చింతగుప్ప, కొండెవాయి, కోరుకోడుపాడు తదితర గ్రామాల నుంచి ఆదివాసులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## న్యాయవాదుల శిక్షణ తరగతులను

# జయప్రదం చేయాలి

**పూసపాటి పరమేష్..**

మిర్యాలగూడ, మే 8 (జనం సాక్షి)
ఈనెల 10,11 తేదీలలో మంచిర్యాలలో జరిగే న్యాయవాదుల రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆల్ లాయర్స్ యూనియన్ మిర్యాలగూడ అధ్యక్షులు పూసపాటి పరమేష్ కోరారు. ఈ సందర్భంగా గురువారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, న్యాయవాదులు తమ వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చాడు. ఆల్ ఇండియా యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ శిక్షణ తరగతుల్లో ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్,ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్,రీడింగ్ అండ్ డ్రాఫ్టింగ్ నూతన చట్టాలపై అవగాహన తరగతులు జరుగుతాయని తెలియజేశారు. నిరంతరం కేసుల పరిష్కారం కోసమే కాకుండా వృత్తికి సంబంధించి నైపుణ్యాలతో పాటు సమాజ అధ్యయనం కూడా ముఖ్యమేనని ప్రతి ఒక్క న్యాయవాది శిక్షణ తరగతుల్లో పాల్గొని తమ నైపుణ్యా న్ని పెంపొందించుకోవాలని కోరారు..






# ఉచిత వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు**

తుంగతుర్తి, మే 8,(జనం సాక్షి):
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించిన వేసవి ఉచిత శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు సూచించారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని మండల విద్యాధికారి బోయిన లింగయ్య తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం వేసవి సెలవులను దృష్టిలో ఉంచుకొని శిక్షణ శిబిరాలను ప్రారంభించిందన్నారు.విద్యార్థులకు డ్రాయింగ్, డాన్స్, క్రాఫ్ట్, కరాటే గేమ్ స్పోర్ట్స్, తో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ అంశాలలో విద్యార్థులకు శిక్షణను ఇచ్చేలా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశారన్నారు. ఈ అవకాశాన్ని మండలంలోని విద్యార్థులుఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఎంఈఓ లింగయ్య కోరారు.ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, శిక్షణకు వచ్చే విద్యార్థిని విద్యార్థులకు అల్పాహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. పిల్లలను ఉత్తమ క్రీడాకారులుగా తయారు చేయడానికి వేసవి ఉచిత శిక్షణ కేంద్రాలను తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. తమ పిల్లలను చరవాణి, చెడు వ్యసనాల వైపు వెళ్ళకుండా, క్రీడలపై ఆసక్తి కల్పించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, గేమ్స్ ఇన్చార్జి ఫిజికల్ డైరెక్టర్ కొండగడుపుల యాకయ్య, పీఈటి శ్రీను, ఉపాధ్యాయులు సహదేవ్, సురేష్, లావణ్య, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఐకమత్యంగా ఉండి మతసామరస్యాన్ని కాపాడాలి: సిఐ శ్రీనునాయక్

**నాగార్జునసాగర్,మే 08(జనంసాక్షి)**



సాగర్ పట్టణంలోని ప్రజలందరూ ఐక్యంగా ఉండి మతసామరస్యాన్ని కాపాడాలని సాగర్ సిఐ శ్రీనునాయక్ కోరారు. గురువారం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో వివిధ మతాలకు చెందిన పెద్దలతో సామరస్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం భారత్,పాకిస్తాన్ మధ్య జరుగుతున్న ఘర్షణల నేపథ్యంలో ప్రజలందరూ కూడా ఐక్యంగా ఉండాలని ఎటువంటి బూటకపు ప్రచారాలను నమ్మకూడదని ఎవరైనా మతాలను రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలలో పోస్టింగ్స్ పెడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఎవరైనా నిరసనలు ధర్నాలు ఇతరత్రా కార్యక్రమాలు నిర్వహించాలంటే ముందుగా పోలీస్ అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. ప్రస్తుతం దేశంలోని ప్రజలందరూ కూడా ఐక్యంగా ఉండి మన భారతదేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతయిన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సాగర్ ఎస్సై సంపత్ తదితరులు ఉన్నారు



# దేవరకొండలో సమ్మర్ కరాటే క్యాంప్ ప్రారంభం

## సమ్మర్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

**దేవరకొండ, మే 08 (జనంసాక్షి)**
దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎన్ వి టీ సభ్యులతో కలిసి గురువారం సమ్మర్ కరాటే క్యాంప్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆత్మ రక్షణ కోసం కరాటే చాలా అవసరమని ముఖ్యంగా అమ్మాయిలకు చాలా అవసరమని అన్నారు. పిల్లల్ని ప్రోత్సహిస్తూ కరాటే,డాన్స్,క్రీడలకు గాని అనుమతి ఇచ్చి వాళ్ళని గ్రౌండ్ వరకు తీసుకొచ్చి ఆడిపిస్తున్న తల్లిదండ్రులకి అభినందనలు తెలియజేశారు. క్రీడలతో మానసికంగా శారీరికంగా ఎంతో దృఢంగా ఉంటారని అన్నారు. దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ క్రీడాకారులకు,కళాకారులకు ఎప్పుడు అండగా ఉంటుందని, మా చేతనయినంతవరకు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ ప్రారంభత్సవానికి వచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్, భాస్కర్ రెడ్డి ,తాళ్ల సురేష్, రాపోలు నిరంజన్, అన్వర్, నవీన్, డాన్స్ మాస్టర్స్ రాక్ స్టార్ రమేష్, ఏడుకొండలు, అనిల్, సుజిత్ ,విశ్వనాథ్, మధు, అనిల్, నగేష్ ,లక్ష్మణ్, యాదయ్య ,విష్ణు, విద్యార్థులు క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల సన్న బియ్యం పంపిణీ ఏది

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, మే 8,(జనం సాక్షి):
రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా గత నెలలో ప్రారభించిన సన్న బియ్యం పథకం మూన్నాళ్ళ ముచ్చటగా మారిందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య ఎద్దేవా చేశారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ తో కలిసి మాట్లాడుతూ... మండలంలో మెజారిటి రేషన్ దుకాణాలకు ఈ నెలకు సంభందించిన రేషన్ బియ్యం పంపిణి జరగలేదని అన్నారు. ఈనెలలో రెండు రోజులు మాత్రమే డీలర్ల వద్ద ఉన్న గత నెలలో బ్యాలెన్స్ ఉన్న బియ్యాన్ని ఇచ్చారని అన్నారు. ఈనెల కు సంభందించిన బియ్యం రాలేదని లబ్ధిదారులకు చెప్పడంతో వారు నిరాశతో తిరుగు మొఖం పడుతున్నారని అన్నారు. మండల గోదాంలో సరుకు సరిపడా నిల్వ లేదని,రోజు వారీగా ఒకటో, రెండో లారీల బియ్యం వస్తే అక్కడక్కడా కొన్ని షాప్ లలో పంపుతున్నారని అన్నారు.. ప్రభుత్వం ఏ ఒక్క పథకం కూడా సమగ్రంగా ప్రజల అవసరాలకు సరిపడా అమలు చేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం త్వరతగతిన రేషన్ బియ్యం అందజేయాలని కోరారు.







# వినియోగదారుల మన్ననలు పొందాలి

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
యువత స్వశక్తితో వ్యాపారరంగంలో రాణిస్తూ వినియోగదారుల మన్ననలు పొందాలని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ నూతనముగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీనివాస బగారా కిచెన్ రెస్టారెంట్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నాణ్యమైన,రుచికరమైన ఆహార పదార్థాలను వినియోగదారులకు అందించి వారి మన్ననలు పొందాలని అన్నారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ మరింత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మార్కెట్ డైరెక్టర్ వీరన్న నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్,అబ్దుల్ రహీమ్,తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి,రుద్రంగి రవి, పందిరి మల్లేష్, ఆయూబ్ ఖాన్, గడ్డం వెంకన్న, రాంబాబు గౌడ్, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, రాజబోయిన శ్రీకాంత్,నర్సింగ్ మహేష్, కోల నాగరాజు, చెంచల నిఖిల్ నాయుడు, నాని, వేణు,నిర్వాహకులు దేవులపల్లి శివ సుమంత్, శ్రీకృష్ణ సూర్యతేజ, శ్రీనివాసులు, రమణ, సంతు, నజీమ్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

**మధిర, మే 08 జనంసాక్షి :**
ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని దెందుకూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శ్యామలారావు అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధి దెందుకూరు గ్రామంలో ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్యామల రావు మాట్లాడుతూ,ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని తెలిపారు.ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు ఉన్నాయని, అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే బోధన విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రైవేట్ పాఠశాలకు పంపి ఆర్థికంగా నష్టపోకూడదని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్య,నోటు పుస్తకాలు, రెండు జతల బట్టలు ఇవ్వడంతో పాటు అల్పాహారం,రాగిజావ, సన్నబియ్యంతో కూడిన మధ్యాహ్నభోజనం ఉంటుందన్నారు.దీనితో పాటు స్కాలర్‌షిప్ అవకాశం కూడా ఉంటుందని వివరించారు.విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి.సునీత,నాగరాజు, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈనెల 31 వరకు అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్షల ఫీజు గడువు

**మధిర, మే 08 జనంసాక్షి:**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2,4,6 సెమిస్టర్ల పరీక్ష ఫీజు గడువు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల మే 31వ తేదీ వరకు ఉందని మధిర స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ శీలం ఇందిర గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్ష ఫీజును దగ్గర్లోని మీసేవ లేదా టీఎస్ ఆన్లైన్లో చెల్లించాలని తెలిపారు. 2,4,6 సెమిస్టర్ పరీక్షలు 20 జూన్ 2025 నుండి 10 జూలై 2025 వరకు జరుగుతాయని, పూర్తి వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంబేద్కర్ స్టడీ సెంటర్ లేదా మధిర సెల్ 9666366833, 7382929694 నెంబర్లను ను సంప్రదించాలని ఆమె తెలిపారు.

# నేడు ఎమ్మెల్యే పర్యటన

చౌటుప్పల్, మే 8(జనం సాక్షి ):
మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి శుక్రవారం వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు.చౌటుప్పల్ పట్టణంలో కస్తూరిబా బాలికల పాఠశాల నూతన భవన శంకుస్థాపన, చౌటుప్పల్ మండలం దామెర గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అదేవిదంగా నారాయణపూర్ మండల కేంద్రంలో ఎస్ డి ఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన ఆర్ ఓ ఆర్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో, నారాయణపూర్ మండల కేంద్రంలో 30 లక్షల వ్యయంతో చేపట్టబోయే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొంటారు. నాంపల్లి మండలం పసునూరు గ్రామంలో ఇటీవల మాతృవియోగం చెందిన తాజా మాజీ జెడ్పిటిసి ఏవి రెడ్డిని పరామర్శిస్తారు.

# వైన్స్ షాప్‌లో చోరి

**చౌటుప్పల్, మే 7 (జనంసాక్షి ):**
చౌటుప్పల్ లోని శ్రీ సాయి వైన్స్ లో చోరి జరిగింది. ఎప్పటిలాగే బుధవారం రాత్రి 10 గంటలకు వైన్స్ షాపు ను క్యాషియర్ దేశగాని వెంకన్న మూసివేసి వెళ్లిపోయారు. తిరిగి గురువారం ఉదయం 10:00 గంటలకు మళ్ళీ దుకాణం తెరవడానికి వచ్చినప్పుడు, దుకాణం ఇనుప గ్రిల్స్ పగలగొట్టబడి ఉన్నాయి. కౌంటర్ నుండి సుమారు రూ.30,000 నగదు పోయినట్లు గుర్తించి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఐ మన్మధ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కామ్రేడ్ భీమ్ రెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలను జయప్రదం చేయండి

## మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య

తుంగతుర్తి, మే 8,(జనం సాక్షి):



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు మాజీ పార్లమెంట్ సభ్యులు పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి 17వ వర్ధంతి నీ విజయవంతం చేయాలని బి.యన్.రెడ్డి శిష్యుడు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య పిలుపునిచ్చారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. భీమిరెడ్డి నరసింహారెడ్డి వర్ధంతి వేడుకలు మరియు స్థూపావిష్కరణ శుక్రవారం అనగా నేటి మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించనునట్లు తెలిపారు. కావున నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న భీమిరెడ్డి నరసింహారెడ్డి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు మందుల సామెల్ , మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్,జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ దీపిక యుగంధర్ రావు ,తదితర నాయకులు హాజరవుతున్నారని తెలిపారు.